నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 14 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 15


## పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించండి

సిఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



2 లో

ఏటూరునాగారాన్ని గడగడలాడించిన

# వడగండ్ల వాన



మాటల ప్రభుత్వం కాదు మాది

# చేతల ప్రభుత్వం

- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం
- ఒక్కొక్కటిగా అన్ని పథకాలు అమలు చేస్తాం
- పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ
- ఐటి ,పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- తండావాసులతో సహపంక్తి భోజనం చేసిన మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం, ఏప్రిల్ 13, మేజర్ సూర్య న్యూస్:మాటల ప్రభుత్వం కాదు మాది చేతల ప్రభుత్వమని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం ఒక్కొక్కటిగా అన్ని పథకాలు అమలు చేస్తామని రాష్ట్రంలో పేదల కడుపు నింపేందుకే ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం కాటారం మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ మిగతా 8లో..



ఏటూరునాగారం. ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలంలో ఆదివారం కురిసిన వడగండ్ల వాన భీభత్సం సృష్టించింది. భారీ వర్షానికి తోడు రాళ్ల వర్షం కురవడంతో ఏటూరునాగారం మండలంలోని మిగతా 2లో..

## ఓసి త్రీని కమ్మేస్తున్న దుమ్ము

- రోడ్ల వెంట నీటిని చల్లించడంలో అధికారులు విఫలం
- రాత్రివేళ పరిస్థితి మరి అధ్వానం
- సరిపడా ట్యాంకర్లు ఏర్పాటు చేయని యాజమాన్యం
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనాల డ్రైవర్లు



2 లో



బయ్యక్కపేట అడవుల్లో

## పెద్దపులి సంచారం..!

- ఆవుల గుంపుపై దాడి... ఒకటి దుర్మరణం
- మరొక దానికి గాయాలు
- గుత్తి కోయ గూడెంలో దుర్ఘటన
- అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు

2 లో



4 లో

టిజిఎండిసి నిర్లక్ష్యం..

## లారీ డ్రైవర్లకు శాపం




దశ దిన కర్మ

ప్రతిదినం, ప్రతిక్షణం మీ రూపమే మా హృదయాలలో నిలిచింది. మా నుండి దూరమైన ఈ చేదు నిజాన్ని నమ్మలేకపోతున్నాం. మీ మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ....మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకురాలని స్మరిస్తూ...

14 - 04 - 2025 సోమవారం రోజున ఉదయం 10 - 16 ని ॥లకు పెద్దకర్మ జరుపబడును. కావున తామెల్లరు విచ్చేసి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చగలరు.

కార్యస్థలం : గ్రా॥ [illegible] మం॥ [illegible] జి॥ వరంగల్

స్వర్గీయ పెండ్లి కొమురమ్మ గారు
మాజి సర్పంచ్
మరణం 05 - 04 - 2025

ఇట్లు
కుమారులు - కోడలు
పెండ్లి రాజు - [illegible] పెండ్లి పురుషోత్తం రెడ్డి - [illegible]
అత్త మామయ్య పెండ్లి [illegible] - [illegible]
మనుమడు - మనుమరాలు
[illegible]
మరియు బంధుమిత్రులు



## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, ఏప్రిల్ 13, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని ధన్వాడ సబ్ సబ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన 5 మెగా వాల్ట్ ఆంపియర్ ట్రాన్స్ ఫార్మర్ ను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆదివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు సరఫరా చేసే విద్యుత్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలపై ఎప్పటికి అప్పుడు స్పందించాలన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ 5 మెగా వాల్ట్ ఆంపియర్ కెపాసిటీ గల ట్రాన్స్ ఫార్మర్ సుమారు, రు. కోటి రూపాయలతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాల్ పల్లి ఎస్ ఈ మలచూర్, డి ఈ పాపిరెడ్డి, ఏ డి ఈ ప్రశాంత్, నాగరాజు, ఏఈ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు....

### ఏటూరునాగారాన్ని గడగడలాడించిన

## వడగండ్ల వాన



మొదటి పేజీ తరువాయి..

పలు గ్రామాల్లో వరి పంట భారీ నష్టాన్ని మిగిల్చింది. ఆదివారం రోజున మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఒక్కసారిగా వడగండ్ల వాన విలయాన్ని సృష్టించింది. రాళ్ల వర్షం పెద్ద ఎత్తున రావడంతో కోత కొచ్చిన పంట మొత్తం నేల పాలయ్యింది. ఆరుగాలం శ్రమించి, పంట చేతి కొచ్చే సమయంలో రాళ్ల వర్షం వరి పంటను కబలించడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంతో పాటుగా ఆకులవారి ఘనపురం, రామన్నగూడెం, రాంనగర్, శివాపూర్, షాపల్లి, చిన్న బోయిన పల్లి, పప్కా పూర్, లంబాడీతండా, గోగు బెల్లితో పాటుగా పరిసర ప్రాంతాల్లో రాళ్ల వర్షం కురిసింది. దాంతో పెద్ద ఎత్తున వరి పంట నేల పాలయ్యింది. రాళ్ళ వర్షంతో తీవ్రంగా నష్టపోవడంతో రైతన్నలు శోక సంద్రంలో మునిగారు. ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీళ్ల పర్యంతమయ్యారు.



# బయ్యక్కపేట అడవుల్లో పెద్దపులి సంచారం..!



తాడ్వాయి ఏప్రిల్ 13మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బయక్కపేట అడవుల్లో మరోక సారి పెద్దపులి సంచరించి కలకలం రేపింది. బయ్యక్కపేట సమీపంలోని ముసలమ్మపెంట గొత్తెకోయగూడెం లో ఈ సంఘటన చోటుచేసుకుంది. నార్లాపూర్ నుంచి భూపాలపల్లి కి వెళ్లే ప్రదాన రహదారికి సమీపాన ఉన్నటువంటి ముసలమ్మపేంట గొత్తెకోయ గిరిజనులు నివశిస్తున్నారు. ఆవుల గుంపును మేతకోసం సమీప అడవిలోకి పశువుల కాపరి తోలుకుని వెళ్తాడు . అప్పటికే చెట్ల పొదల్లో మాటువేసి ఉన్న పెద్దపులి ఆకస్మాత్తుగా ఆవుల గుంపుపై దాడికి దిగింది. ఆవులు, ఎద్దులు దూడలు చెల్లాచెదురై అడవిలోకి పరుగులు తీశాయి. పశుల అరుపులు, కేకలు విన్నటువంటి పశులకాపరి గుంపు దగ్గరికి చేరుకున్నారు. ఒక ఆవుపై దాడిచేసి వెనుక కొరికింది. ఆవు అక్కడికక్కడే మృతి చెందింది, పశువుల కాపరి కూడ భయంతో వణుకుతూ చెట్ల పొదల్లో దాకున్నట్టు ఫారెస్టు అదికారులకు తెలిపాడు. చెల్లా చెదురైన ఆవుల గుంపు ఇంటి దారిపట్టాయి. విషయాన్ని గూడెంలో అందరికి చెప్పగా విషయం పస్రా, మేడారం రేంజిలకు చెందిన అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.బయ్యక్కపెట సమీపంలోని ముసలమ్మపెంట గొత్తెకోయ గూడెంను ఫారెస్టు అధికారుల బృందం సందర్శించారు. సమీపంలోగల పెద్దవాగు లో పెద్దపులి తిరిగిన అడుగులను గుర్తించారు. పెద్దపులి సంచరించింది నిజమే అని నిర్ధారణకు వచ్చారు. వాగు పొడవున అటవీ శాఖ అధికారులు టీములుగ వేతికినట్లు తెలిపారు. మొత్తానికి పెద్దపులి తిరుగుతుంది. మేడారంవైపు కో, భూపాలపెల్లి వైపు కు పోతుందన్నారు. మూడు నెలల కిందటే మంగపేట మండలం నుంచి కాటాపురం, పంబాపురం, నర్సాపురం అడవుల్లో తిరిగింది. నాలుగురోజుల పాటు కంటిమీద కునుకు లేకపోయిందన్నారు.బేష్ క్యాంపు సిబ్బంది, సెక్షన్ అదికారులు, రేంజర్లు గుంపులు, గుంపులుగ వెతుకు తున్నామన్నారు.పెద్దపులి కనిపిస్తే చెప్పండి దానిని ఏం అనవద్దని ఫారెస్టు అధికారులు తెలిపారు.అడవి లో ఎక్కడైన కనిపించినా ఆవులపై ఆహారం కోసం దాడిచేసినా పులిని ఏం చేయవద్దని సూచించారు. బయ్యక్కపేట, భూపాలపెల్లి ,మేడారం ఏరియాకు పెద్దపులి తిరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా నీల్లరేవులు పశువు సంపద అడవి లో మేతకు వచ్చే ప్రాంతాలలో పెద్దపులి సంచారం ఉంటుంది అని తెలిపారు. బయ్యక్కపేట సమీపంలోని పెద్దవాగులో వెల్లిన అడుగులను పరశీలన చేశారు. టీములుగ ఫారెస్టులో తామంతా చూస్తున్నట్లు తెలిపారు. ఇంకా రెండు,మూడురోజులు పడుతుందన్నారు.

### మృతిచెందిన పశువుకుపరిహారం,?

పెద్దపులి దాడి లో మృతిచెందిన పశువుకు పరిహారం చెల్లించాలని గొత్తెకోయ గిరిజనులు డిమాండ్ చేశారు. పెద్దపులి దాడిచేసి ఆవును చంపింది. పరిహారం ఇవ్వాలన్నారు. ఆవును నష్టపోయిన యజమానికి నష్టం చెల్లించాలని కోరారు. పెద్దపులి మళ్లీ వచ్చే అవకాశం ఉందని మళ్లి దాడి చేస్తే మాత్రం పరిణామాలు ఉంటాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

### పెద్దపులికోసం అడవుల్లో తిష్ట!!

పెద్ద పులి కోసం మూడురేంజిల అధికారులు అడవుల్లో తిష్టవేసినట్లు తెలిపారు. కాల్వపెల్లి, ఇటు మేడారం అడవులకు వచ్చే అవాశాలు ఉన్నాయని తెలిపారు. వాగులు ప్రవహించే గ్రామాలకు వస్తుందని మేడారం ఏరియ లో పెద్దపులిని గుర్తించుటకు సి సి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎఫ్ ఎస్ ఓ లింగయ్య తెలిపారు. పెద్దపులి సంచారం నిజమమేనని, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.



### పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి

## సహకారం అందించండి

### సి ఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకార అందించాలని, పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, లు ఆదివారం హైదరాబాదులోని, సీఎం క్యాంప్ కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినికి పాలకుర్తి నియోజకవర్గంలోని అభివృద్ధి ప్రాజెక్టులు, తొర్రురు పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి టి యు ఎఫ్ ఐ డి సి (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్) నిధుల ద్వారా రూ.50 కో ట్ల మేర నిధులు కేటాయించాలని కోరారు.పట్టణంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల స్థాపన, పార్కులు, నీటి సరఫరా ఇతర మౌలిక అవసరాల కోసం ఈ నిధులు అత్యావసరమని వివరించారు.. ఈ అంశం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ జడ్పీ చైర్మన్ లకవత్ ధన్వంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డా, లక్ష్మీనారాయణ, మహేందర్ రెడ్డి తదితరులు, పాల్గొన్నారు.



## ఓసి త్రీ ని కమ్మేస్తున్న దుమ్ము

గణపురం రూరల్ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: ఓసి త్రీ ని దుమ్ము కమ్మేస్తుంది. నిరంతరాయంగా బొగ్గు లారీలు డంపర్లు నడుస్తుండడంతో రోడ్ల వెంట విపరీతమైన దుమ్ము లేస్తుంది. మధ్యాహ్నం వేళ పరిస్థితి మరి దారుణంగా తయారవుతుంది ఓసి త్రీ గనిలో సరిపడా నీరు అందుబాటులో లేకపోవడంతో మొక్కుబడిగా కేవలం నాలుగు ట్యాంకర్లతో నీటిని చల్లించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది. పెద్ద ఎత్తున గని ప్రాంగణంలో దుమ్ము లేస్తున్నా ఇటు సింగరేణి అధికారులు కానీ సంబంధిత కాంట్రాక్టు కంపెనీ కానీ ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో పరిసరాలు మొత్తం దుమ్ముతో నిండిపోతున్నాయి. ఓసి త్రీ లోకి వచ్చి వెళ్లే వాహనాలు ఒకరికొకరు కనిపించలేని పరిస్థితి ఏర్పడుతుంది. రాత్రివేళ మరి పరిస్థితి అధ్వాన్నంగా ఉందని వాహనాల డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో కేవలం రెండు ట్యాంకర్లతో నీటిని చల్లించడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు దుమ్ములో కనిపించడం లేదని అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని లారీ డ్రైవర్లు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. ఓసి త్రీ కాంట్రాక్టు యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడుతుందని పరిసర గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వెంట తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు



మహాదేవపూర్ ఏప్రిల్ 13 ( మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మహాదేవపూర్ స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ మంథని ప్రాంతం ప్రజల అభ్యునతి కోసం కృషి చేసిన దుద్దిళ్ళ శ్రీపాద రావు 26 వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ధవాఖాన లో శ్రీపాద రావు జ్ఞాపకర్థం రోగులకు మండల ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు పండ్లు పంపిణి చేయడం జరిగింది. అనంతరం రాజబాబు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కొరకు పాటు పడిన నాయకుడు, స్పీకర్ పదవికి వన్నెతేచ్చిన నాయకులు శ్రీపాద రావు ,భౌతికంగా మనకు దూరం ఐన మంథని ప్రజల గుండెలో ఉంటాడని గర్వంగా చెప్పగలం అని అన్నారు.ఈ కార్యక్రములో మాజీ ఎంపీపీ రాణి భాయ్ రామారావు, సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్ గారు, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కూ అశోక్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి రామ్మోహన్ రావు, బ్లాక్ మైనార్టీ అధ్యక్షులు ఆశ్రర్,మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య,ఓబీసీ అధ్యక్షులు మొండయ్య గారు,యూత్ నాయకులు రవిచందర్, కడర్ల నాగరాజు, సీనియర్ నాయకులు శివరాజు యూత్ నాయకులు సాంబయ్య, సోషల్ మీడియా మండల అధ్యక్షులు సోహల్, పాల్గొన్నారు.



# దమ్మన్నపేట గ్రామంలో ప్రమాదవశాత్తు ఇళ్లు దగ్ధం

**బండి అశోక్ కుటుంబానికి అండగా ఉంటానన్న ఎమ్మెల్యే జీఎస్సార్**

**ఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రమాదంపై విచారం వ్యక్తం**

**ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి ఇస్తానని హామీ**

రేగొండ,ఏప్రిల్ 13,మేజర్ న్యూస్ (సూర్య) : భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు బండి అశోక్ గౌడ్ కు చెందిన పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దమ్మన్నపేట గ్రామంలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను స్థానికులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.





కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్న అశోక్ గౌడ్ కుటుంబం సంపాదించుకున్న నగదు, పండించిన పంట, ఇతర వస్తువులన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. ఇది చూసిన ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. అశోక్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని అన్నారు. తక్షణ సాయం కింద అశోక్ గౌడ్ కుటుంబానికి అందాల్సిన సాయాన్ని అందించాలని రేగొండ ఎమ్మార్వోకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం అశోక్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు, దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ విజ్ఞన్ రావు, ఎన్ఎస్ఆర్ సంపత్ రావు,స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ తండాలో నూతన వధూవరుల ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య):నెక్కొండ మండలంలోని నెక్కొండ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోడ జీవన్ సోదరుడు వివాహ కార్యక్రమానికి ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్ర మంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, చల్ల పాపిరెడ్డి ,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, పోలిశెట్టి భాను ,ఆవుల శ్రీనివాస్ నెక్కొండ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్, మూడు రమేష్ భానోత్ వినయ్, అనిల్, రాము, ఊడుగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మహనీయునికి ఘన నివాళులు

మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం.

కాళేశ్వరం ఏప్రిల్ 13 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి





జిల్లా, మహాదేవపూర్ మండలం ,కాళేశ్వరం గ్రామం లో అజ్ఞాతశత్రువు, పేదలపాలిటీ పెన్నిధి, ప్రేమ ఆప్యాయత అనురాగాలకు మారుపేరు



నిష్కలంక రాజకీయ నాయకులు స్వర్గీయ శ్రీపాద రావు (బుచ్చి పంతులు) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి 26 వ వర్ధంతి సందర్భంగా కాళేశ్వరం గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాంగ్రెస్ నాయకురాలు, దుద్దిల్ల శ్రీపాద, శ్రీధర్ బాబు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సంక్షేమానికే రాజీవ్ యువ వికాసం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 13 మేజర్ న్యూస్: నిరుద్యోగుల ఆర్థికాభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణకు 14వ తేదీ చివరి రోజు కావడంతో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తుదారులు వచ్చే అవకాశం ఉంటుందని ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.14వ తేదీ సెలవు దినం అయినప్పటికీ రాజీవ్ యువ వికాసం పథకానికి చివరి తేదీ కావడంతో దరఖాస్తు చేయడానికీ పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు వచ్చే అవకాశం ఉన్నందున దరఖాస్తులు కొరత రాకుండా తగినన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఆఫ్ లైన్ లో వచ్చే దరఖాస్తు దారులకు దరఖాస్తు ముట్టినట్లు రశీదులు ఇవ్వాలని, వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్ లైన్ చేయడంతో పాటు జాగ్రత్తగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## రాజ్యాంగ పరిరక్షణకే జై బాబు జై భీమ్ జై సంవిధాన్



జఫర్ గడ్, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిరసన వ్యక్తం చేయాలి మండల కోఆర్డినేటర్ బెలిదే వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం తీగారం, సూరారం గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్ని గ్రామాలలో జయంతి అనంతరం నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీలు నిర్వహించాలని అనంతరం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ కలకోట అనిల్, గ్రామ శాఖ అధ్యక్షుడు జిట్టబోయిన గోపాల్, గడ్డం రవీందర్, అశోక్, కలకుట ఆదాం, కలకోట యాదగిరి, కలకోట స్వామి, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎండిసి నిర్లక్ష్యం..

# లారీ డ్రైవర్లకు శాపం



మల్హార్, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య :పెద్దపల్లి జిల్లా పరిధిలోని ఖమ్మంపల్లి మానేరు ఒడ్డున ఏర్పాటు చేసిన భూపాలపల్లి జిల్లా మల్హార్రావు మండలంలోని తాడిచెర్ల గ్రామానికి చెందిన ఇసుక క్వారీ – 2 వద్ద ఉద్రిక్తత నెలకొన్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే క్వారీలో క్వాంటిటి లేకున్నా ఆన్లైన్లో డిడిలు తీయించి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ క్వారీలోని కంటైనర్ వద్ద లారీ డ్రైవర్లు నిరసన చేపట్టి ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు లారీ డ్రైవర్లు నాలుగైదు గంటల పాటు మండుటెండలో నిరసన చేపట్టి టిజిఎండిసి అధికారితో వాగ్వివాదానికి దిగారు. టిజిఎండిసి అధికారి డ్రైవర్ల పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని దుస్థితి నెలకొంది. క్వాంటిటి లేకున్న డిడి లు ఎందుకు తీయించారంటు డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు డిడిలు తీసిన 200 లారీలు ఖాళీగా ఇప్పటికే వెళ్లిపోగా మరో 50 లారీలు క్వారీ వద్ద నిలిచాయి. తాము నాలుగు రోజుల క్రితం డిడిలు తిసుకొని క్వారీ వద్దకు లోడింగ్ కు వస్తే క్వారీ వద్ద పట్టించుకోనే నాథుడు కరువయ్యారని అన్నారు. నాలుగైదు రోజులుగా నరకయాతన అనుభవిస్తున్నామన్నారు. తాగడానికి నీరు లేక తినడానికి తిండి లేక రాత్రింబవళ్ళు విషపు దోమలతో చెలగాటం అడుతు భయం భయంగా గడుపుతున్నట్లు వాపోయారు. క్వాంటిటి 120 లారీలకు మాత్రమే చూపి 270 లారీలకు డిడిలు ఎలా ఇస్తారని టిజిఎండిసి అధికారులను ప్రశ్నించారు. స్టాక్ లేకున్న ఆన్లైన్లో



క్లోజ్ చేయకుండా ఉంచడం దేనికి నిదర్శనమో చెప్పాలని ప్రశ్నించారు. తాము ఇసుక లోడింగ్ కోసం కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, హైదరాబాద్ తదితర పట్టణాల నుంచి లోడింగ్ కు వచ్చి పడిగాపులు కాస్తున్నట్లు వాపోయారు. గత కొద్ది రోజులుగా లోడింగ్ చేస్తున్న నేపథ్యంలో క్వారీ యజమాని, టిజిఎండిసి అధికారి కుమ్మక్కై ఒక లారీ లోడింగ్ కావాలంటే రూ వెయ్యి నుంచి రెండు వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. అమ్యమ్యాలు ఇవ్వని లారీలు రోజుల తరబడి పడిగాపులు కాయాల్సిందేనా అని అసహనం వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం

### పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుంది

### రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నాము

### రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలి

హనుమకొండ ,ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ సూర్య: రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం అని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ 30 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బాలసముద్రం రిలయన్స్ మార్ట్ వద్ద నుండి జై బాపు... జై భీమ్... జై సంవిదాన్... అభియాన్ పాద యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు,ప్రజలతో కలిసి రాజ్యాంగం పై బీజేపీ చేస్తున్న కుట్ర ను ప్రజలకు వివరించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుందని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని తెలిపారు. రాజ్యాంగ రక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలన్నారు. కులాలు, మతల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ బిజెపి రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. మోడీ మూర్ఖత్వపు పాలనను ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. గుజరాత్ లో ఉన్న 60 శాతం మందికి బిజెపిని ఓడించాలని ఉద్దేశంతోనే ఉందని పేర్కొన్నారు. దేశ ప్రజలకు ప్రేమ పంచాలనే సదుద్దేశంతో రాహుల్ గాంధీ పాదయాత్ర







చేస్తున్నారని వెల్లడించారు. ఈ పోరాటం మనకోసమే కాదు మన భవిష్యత్తు తరాల కోసమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ సైనికులుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం గ్రామంలోని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మాజీ కార్పొరేటర్ కేశిరెడ్డి మాధవి రెడ్డి, సీనియర్ నాయకులు కోన శ్రీకర్, బొంత సారంగం, కాంటె స్టేడ్ కార్పొరేటర్ బొంత సుజాత, వల్లపు రాజు, నరసింగ రావు, సుధాకర్, లడ్డు రమేష్, పెద్ద రాజు. చిన్న రాజు, వల్లపు రజిత, వల్లపు భరత్, మార్క శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, తౌటి రెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య





హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ సూర్య: యూపీఎస్సీ ద్వారా నిర్వహిస్తున్న సీడీసీ, ఎన్డీఏ, ఎన్ఏ పరీక్షలను నిర్వహిస్తున్న హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం సందర్శించారు. పరీక్షా



కేంద్రంలో పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల పై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు పరీక్ష రాస్తుండగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ సుంకరి జ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర,బోనస్ పొందాలి

### మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల శిరీష్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్13,మేజర్ న్యూస్ (సూర్య):రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ చైరెపర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని రంగరాయగూడెం,అక్కపల్లి గూడెం అలాగే చిల్పూర్ మండలంలోని దేశాయి తండా,కృష్ణాజిగూడెం,ఫతేపూర్ గ్రామాల్లో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైరెపర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి,పీఏసీఎస్ ఛైర్మెన్ దూదిపాల నరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సన్నాలకు రు. 500 లు బోనస్ ఇస్తుందని పేర్కొన్నారు. కావున రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సీఈ వో మగ్దుమ్అలీ,డైరెక్టర్లు చింత ఎల్లయ్య, చట్ల యాకయ్య,తోట అంజయ్య, కిషన్ రెడ్డి, ఉమ్లానాయక్,మాజీ సర్పంచ్ రూప్లనాయక్,నాయకులు మోదంపల్లి కుమార్, ఏఈవో లు రేష్మ కౌసర్,వినయ్, యాకుబ్,పీఏసీఎస్ సిబ్బంది మతీన్ అలీ,రాజు,రాంప్రసాద్,కార్తీక్ ,రైతులు పాల్గొన్నారు.

## దశ దిశ సమావేశంలో పాల్గొన్న పరకాల మున్నూరు కాపు సంఘాల నేతలు



పరకాల, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాదులోని జలవిహార్ లో జరిగిన మున్నూరు కాపు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన దశ- దిశ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, గైనేని రాజన్ ల తో కలిసి పరకాల నియోజకవర్గం కన్వీనర్ బొజ్జం రమేష్, మాదారం పిఏసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, నడి కూడా మండల అధ్యక్షులు మందోటి మహేందర్, దామెర మండల అధ్యక్షులు కోసనం సత్యనారాయణ , సంగెం మండల అధ్యక్షులు గజ్జల శ్రీను లు పాల్గొన్నారు.





### బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ని

## విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: ఏప్రిల్ 14 వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం 9.30 గంటలకు వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ యందు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలాంకరణ అనంతరం ఉదయం 10.30 గంటలకు కాకతీయ మెడికల్ కళాశాల ఎన్ ఆర్ ఐ ఆడిటోరియం లో ఉత్సావ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాధులు, అంబేద్కర్ వాధులు,విద్యార్థులు, మేధావులు, మహిళలు, కార్మికులు, కర్షకులు,అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సావాలను విజయవంతం చేయాలని కోరారు.

## బీజేపీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



గీసుగొండ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య): 15 డివిజన్ గొర్రెకుంటకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కందుల లక్ష్మారెడ్డి మహేష్ రెడ్డి,రామ్ రెడ్డి 15 డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ల్యాదెళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో బీజేపీ చేరారు.కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మోడీ చేస్తున్న పనులకు ఆకర్షితులై బీజేపీలో చేరారని డివిజన్ అధ్యక్షులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పిల్లల రవీందర్ గౌడ్,చల్ల మహేష్,గుండె బోయిన రంజిత్,నారెడ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్ సీజ్... కేసు నమోదు

రాయపర్తి, ఏప్రిల్ 13(మేజర్ న్యూస్ సూర్య):అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను రాయపర్తి పోలీసులు పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు.వివరాల్లోకి వెళ్తే ల్యాబార్తి నుండి రాయపర్తి గ్రామానికి ఆదివారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి లో పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు.రాష్ట్రం లో ఇసుక దందాను రూపుమాపాలని రాష్ట్ర ప్రభుత్వం చట్టాలను తీసుకువచ్చిన వాటిని తుంగలో తొక్కి ఇసుక వ్యాపారులు ఇష్టారాజ్యంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు.ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపర మైన చర్యలు తప్పు అని ఎస్ఐ తెలిపారు .



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జఫర్ గడ్, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తీగారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం కటకం రవీందర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు చేసే దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తమ ధాన్యాన్ని అమ్మి మద్దతు ధరతో పాటు సన్నాలకు 500 రూపాయల బోనస్ పొందవచ్చునని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కొరకు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి లు సోమయ్య, నిమ్మల శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ కలకోట అనిల్, గ్రామ శాఖ అధ్యక్షుడు జిట్టబోయిన గోపాల్, గడ్డం రవీందర్, అశోక్, కలకుట ఆదాం, కలకోట యాదగిరి, కలకోట స్వామి, ఐకెపి మహిళలు కలకోట బుజ్జమ్మ, కలకోట వెంకటమ్మ, కలకోట ప్రమీల, కలకోట రేణుక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధమాన నటుడు అనిల్ బురగాని రాకతో నెక్కొండలో సందడి



నెక్కొండ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ కు చెందిన వర్ధమాన సినీ నటుడు అనిల్ బురగాని సినిమా 'ప్రేమకు జై' విడుదలైన సందర్భాన్ని పురస్కరించుకొని చిత్ర బృందం ఆదివారం నెక్కొండకు ఈ ప్రాంతానికి చెందిన అనిల్ టీవీ సీరియల్ చేస్తూ సినీ హీరోగా ఎదుగుతున్న క్రమంలో నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాల నుంచి మద్దతు అనిల్ ను స్వయంగా కలిసి శుభాకాంక్షలు చెప్పేందుకు పలువురు నాయకులు అభిమానులు తమ ప్రాంతానికి చెందిన అనిల్ సినీ రంగంలో రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమకు జై చిత్ర నటీనటులను సొసైటీ మాజీ చైర్మన్ మారం రాము తన నివాసానికి ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. నూతనంగా కథానాయకుడిగా ఎదుగుతున్న అనిల్ కష్టపడి పని చేస్తున్నారని తన నటన సామర్థ్యంతో అభిమానుల ఆధారాభిమానాలు పొందుతున్నారని రాబోయే రోజుల్లో అనిల్ సినిమాలు విజయవంతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం చిత్ర బృందం సూర్యా థియేటర్ ను సందర్శించి అక్కడ అభిమానులను తో ముచ్చటించారు.



# అణగారిన వర్గాల ఆశా కిరణం డా.బిఆర్ అంబేద్కర్

## గీసుగొండలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా గీసుగొండ మండల కేంద్రంలో కీర్తిశేషులు తుప్పరి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుప్పరి వికాస్ ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన





రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు.అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు.అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని,బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో గీసుగొండ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దౌడు అనిల్,సంఘం నాయకులు, గ్రామస్థులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యం

## పల్లె దవాఖాన ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నెక్కొండ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య): నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు నెక్కొండ మండలం తోపనపల్లిలో పల్లె దవాఖాన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడిన గొప్ప చరిత్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉందన్నారు.రాష్ట్రంలో పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య బాగోగులను పట్టించుకునే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకున్నదన్నారు. ఆరోగ్య సంరక్షణకు అవసరమైన నిధులు కేటాయించి పలు కార్యక్రమాలు చేపడుతున్నదని గుర్తు చేశారు.ప్రజలు హెల్త్ సబ్ సెంటర్ ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని





సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ,జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మాంకాల రత్నం, మండల పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, సముద్రాల కనకయ్య, ఆవుల శ్రీనివాస్, బానోత్ శ్రీధర్, రామారపు రాము, తోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వర సూరయ్య, నారాయణ ,వెంకటయ్య ,నాగిరెడ్డి, తిరుమల, మైబుమియా, జున్ను వెంకన్న, శివ శంకర్ ,కుమారస్వామి చంద్రవాసు ,రమేష్, రాము, వెంకన్న ఊడుగుల అశోక్, వ్యాసం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి మృతికి బిఆర్ఎస్ నాయకుల సంతాపం

నెక్కొండ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ పట్టణం కు చెందిన కకేర్ల యాదగిరి మరణించినందున వారియొక్క కుటుంబనికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి యొక్క కుటుంబనికి,11వ రోజు కార్యక్రమనికి బియ్యన్ని పంపిన నెక్కొండ ఆఖఖి నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, నెక్కొండ ÷అఇఖి మాజీ చైర్మన్ కొమ్మ రెడ్డి రవీందర్ రెడ్డి--ఈ కార్యక్రమంలో గౌడ సంగం నాయకులు, నాగయ్య ,గడ్డం వెంకన్న, శ్రీనివాస్ పలుసం పూర్ణ గడ్డం ఆనందం తదితరులు పాలుగొన్నారు.



# రేగొండ లో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

## పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

## పాత బస్టాండ్ నుండి ఇందిరాగాంధీ సెంటర్ వరకు సాగిన పాదయాత్ర

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిజ్ఞ



రేగొండ, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ (సూర్య) : రేగొండ మండల కేంద్రంలో ఆదివారం ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య ఆద్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవీధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ యాత్ర రేగొండ పాత బస్టాండ్ నుండి ఇందిరాగాంధీ సెంటర్ వరకు సాగింది. అక్కడ మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాల వేశారు. అనంతరం బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం అక్కడున్న వారితో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే వెంట జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్,పిఎసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు, శంకర్, భలేరావు మనోహర్ రావు,ఎండి సాబీర్ అలీ, బోయిని వినోద్,గండి తిరుపతి,వీరబ్రహ్మం,కోయిల క్రాంతి పలువురు జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా అయ్యప్పస్వామి దేవస్థానం యొక్క విగ్రహాల ఊరేగింపు, ప్రతిష్టాపన

### గణపతి, నాగరాజు స్వామి, సుబ్రహ్మణ్య స్వామి,మాలికాపురత్తమ్మ,శివ లింగం కు ప్రత్యేక పూజలు

### ఇంకా మూడు రోజులు అనేక కార్యక్రమాలు ఉంటాయి

### భద్రకాళి దేవస్థాన అర్చకులు శేషు

ఏటూరునాగారం, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎట్టకేలకు దాతల సహకారంతో, పట్టు వదల కుండా దాతల సహకారంతో కమిటీ సభ్యులు శ్రమించి, అయ్యప్ప స్వామి దేవాలయంను నిర్మాణం పూర్తి చేశారు.విగ్రహల ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ఆదివారం స్థానిక శివాలయంలో భద్రకాళి అర్చకులు శేషు , రాధాకృష్ణ శర్మ ,గురుస్వాములు అయ్యప్ప మాలదారులు అత్యంత భక్తిశ్రద్ధలతో శివాలయం లో వేద మంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పురవీధుల గుండా డప్పు చప్పట్లతో,మహిళల కోలాటాలతో ఊరేగింపు నిర్వహించి, అయ్యప్పస్వామి దేవాలయం వద్ద గ్రామస్తులు, భక్తుల నడుమ ఆయా చిన్న గుడుల్లో ప్రతిష్టా కార్యక్రమం చేపట్టారు.దీనితో ఆదివారం కూడా గ్రామంలో ఒక రకమైనటు వంటి పండుగ వాతావరణం నెలకొంది.అనంతరం అర్చకులు శేషు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో విగ్రహాల దాతలు,గ్రామస్తులు, మహిళా భక్తులు, పిల్లలు ,పెద్దలు ,యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈరోజు తో కాకుండా సోమవారం, మంగళవారం, బుధవారం వరకు అనేక కార్యక్రమాలు, చివరి రోజు బుధవారం అన్న ప్రసాద వితరణ, అయ్యప్ప పడిపూజా కార్యక్రమం ఉంటుంది అని చైర్మన్ బోలుసాని.గౌరీ శంకర్, కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్, పర్వతాల లాలయ్య ఒక ప్రకటన లో తెలిపారు..



## పూర్వ విద్యార్థుల తొలి ఆత్మీయ సమ్మేళనం



మంగపేట, ఏప్రిల్ 13, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో 2009-2010 సంవత్సరంలో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈ రోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేనక, సురేందర్, రవీందర్, జ్యోతి, శ్రీనివాస్, పుష్ప నీల మరియు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ సూర్య; దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ వారోత్సవాల గురించి హనుమకొండ జిల్లా అగ్నిమాపక అధికారి కొండం జయపాల్ రెడ్డి మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ వారోత్సవాల మొదటి రోజైన ఏప్రిల్ 14వ తేదీన దేశంలోని అగ్ని మాపక సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలోని స్కూళ్లు, కాలేజీలు, పెట్రోల్ బంకులు, సినిమా హాళ్లు, కోల్ స్టోరేజీలు, పరిశ్రమలు, మొదలైన వాటిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయ డం జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు, ఆస్తి ప్రాణ నష్టం సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యాజమాన్యాలకు, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు హనుమకొండలోని అగ్నిమాపక కేంద్రం 8712699304, 8712699305, పరకాల అగ్నిమాపక కేంద్రం 8712699306, 8712699307 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.



అగ్ని ప్రమాద సమాచారం త్వరగా తెలియజేస్తే ప్రమాద నష్టం ఎక్కువగా జరగకుండా చూడవచ్చునని ప్రజలకు సూచించారు. ఆవిష్కరణ కార్యక్ర మంలో అగ్నిమాపక కేంద్ర అధికారులు ఎల్. దయాకర్, వి. భద్రయ్య, హనుమకొండ పరకాల అగ్నిమాపక కేంద్రాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మాటల ప్రభుత్వం కాదు మాది

# చేతల ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి..

పరిధిలోని తండాలో రేషన్ కార్డు లబ్ధిదారులు సమ్మక్క ఇంటికి భోజనానికి ఆహ్వానించగా వారి ఇంటికి వెళ్లారు. శ్రీధర్ బాబు రాకతో తండాలోని ప్రజ లం తా సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో సహపంక్తి భోజనం చేశారు. రేషన్ కార్డులో వచ్చిన సన్నబియ్యాన్ని లబ్ధిదారులు వంటచేసి శ్రీధర్ బాబుకు వడ్డించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసే రాష్ట్రంలో దేశంలో తెలంగాణ మాత్రమేనన్నారు. గొప్ప పథకాన్ని తీసుకువచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రజలకు దొడ్డు బియ్యం అందించే వారిని, వాటిని పేదలు తినలేకపోయేవారని. సన్న బియ్యం పంపిణీతో ప్రతినెల సుమారు రూ.1500 నుండి 2000 వేల వరకు ఆదా అవుతున్నట్లు లబ్ధిదారులు తెలిపినట్లు తెలిపారు. ప్రజలలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదని చేతుల ప్రభుత్వమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో డిపిఓ నారాయణరావు, డి ఆర్ డి ఓ నరేష్, ఎంపీడీవో అడ్డూరి బాబు, తాసిల్దార్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తాజా మాజీ సర్పంచ్ రఘురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల బాటలో నడవటం హర్షణీయం

## భారత రాజ్యాంగం ద్వారనే సమానత్వం సాధ్యం

## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్ , ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ సూర్య: సామాజిక, ఆర్థిక అసమానతల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుల బాటలో నడవటం హర్షనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఏప్రిల్ మాసంలో మహనీయులైన మహాత్మా జ్యోతి రావు పూలే, బాబు జగ్జీవన్ రావ్, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ల జియంతు లను పురస్క రించుకుని ప్రభుత్వ ఉద్యోగుల జే ఏ సి ఆధ్వర్యంలో ఆదివారం హన్మకొండ అదాలత్ సెంటర్ నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జంక్షన్ వరకూ మహనీయుల స్మృతిలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డాక్టర్ సత్య శారద జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల స్మృతిలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అభినందిం చారు. ప్రపంచంలోనే మహోన్నతమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ మనకు అందించారన్నారు.రాజ్యంగంలో ప్రాథమిక హక్కులు ,ప్రాథమిక విధులు ప్రతి ఒక్కరూ పాటిస్తూ ఆచరించాలని కోరారు. సమానత్వాన్ని సాధించటం, ప్రజా స్వామ్య విలువలను కాపాడడం ప్రతి ఒక్కరికి బాధ్యత అని గుర్తు చేశారు. జై బాపు.. జై భీమ్..జై సంవిధాన్ అనే నినాదంతో సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని, ఇందుకు పూలే, అంబేడ్కర్ లాంటి మహనీయుల జీవిత చరిత్రలు మన పిల్లలకు తెలుపాలని, మన ఇంటి నుండి మొదలు అవ్వాలన్నారు. సమాజంలోని అసమాన తలను రూపుమాపుటలో మన పిల్లలకు మనం రాజ్యాంగ విధివిధానాలను ప్రజాస్వామ్య హక్కులను విధులను తెలుసుకునేలా మనం తగిన కృషి చేయాలని సూచించారు. మానవ విలువల పరిరక్షణ కోసం అనేక త్యాగాలు చేసిన మహనీయుల జీవితాలను చూసినట్లయితే వారు కూడా మనలాంటి మనుషులేనని అయినా వారు పేరు ప్రఖ్యాతులను వారి జీవితాల్లో ప్రతిబింబించేలా స్థిర స్థాయిలో నిలిచారని మనం కూడా మన జీవితాల్లోకి తీసుకురాగలిగినట్లయితే మనలో కూడా ఎంతో మంది సావిత్రీ బాయి, మహాత్మా జ్యోతి బా పూలే, అంబేద్కర్ లాంటి మహనీయులు మన



అందరిలోనూ ఉంటారని వాళ్ళని మనం గుర్తించాలని అని అన్నారు. మహనీయుల ఆశయాలను మాటలతో కాకుండా అంతర్లీనంగా ఆలోచించి, ఆచరించినట్లయితే అభివృధి, మార్పును మనకు దగ్గరగా ఉంటుందని అన్నారు. టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారనే మనం ఈరోజు రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని, మహనీయుల బాటలో మనం మన హక్కులను మన బాధ్యతలను గుర్తు చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. హన్మకొండ,వరంగల్ టీజీవో అధ్యక్ష కార్యదర్శులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల పుట్టిన రోజులు అన్నియు పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ముందు తరాలకు వారి ఆశ సాధన లక్ష్యాలను తీసుకు వెళ్ళుటలో మనం ముందుండాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే సావిత్రీ బాయ్ లు మహిళా అభ్యున్నతికి చాలా పాటుపడ్డారని, వారి త్యాగపలమే ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ కల్పించిన మహనీయులు, ఆదివారం సెలవు లు,పని గంటలలో మార్పు తీసుకు రావడం మే కాకుండా రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులని, రాజ్యాంగ



పరిరక్షణలో, ఆచరణలో మనం ముందుండాలని అన్నారు. ఆసనాల శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు మహనీయుల స్మృతి మార్నింగ్ వాక్ సందర్భంగా సావిత్రిబాయి పూలే పుస్తకాన్ని అందజేశారు. మహనీయుల ఆశయాలు కొనసాగిస్తాం, భారత రాజ్యాంగం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదంతో అంబేద్కర్ చౌక్ చేరుకున్న మార్నింగ్ వాక్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో జె డి అగ్రికల్చర్ అధికారి అనురాధ, వరంగల్ జిల్లా టీజీవో అధ్యక్ష కార్యదర్శులు జడ్పి సీఈఓ రాంరెడ్డి , డి ఆర్ డి ఓ కౌసల్యదేవి, అడిషనల్ పిఆర్ఓ ప్రేమలత, ఆసనాల శ్రీనివాస్, గురుకుల అధ్యాపకుల సంఘం రాష్ట్ర నాయకులు రౌతు అజయ్ కుమార్, తహశీల్దార్ నాగరాజు, వ్యవసాయ శాఖ అధికారు లు శ్రీప్రియ ,పవిత్ర, కమలాకర్ ,పోల్ రాజు ,జీవనజ్యోతి ,యాకయ్య, హరిప్రసాద్ , టి యన్ జి ఓ హన్మకొండ అధ్యక్ష్యుడు ఆకుల రాజేందర్ ,కార్యదర్శి సోమన్న ,వరంగల్ కార్యదర్శి వేణు గోపాల్,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారల సందీప్, అభ్యుదయ సేవ సమితి అధ్యక్షులు మండల పరశురాములు , అడ్వకేట్ దండు మోహన్ , డాక్టర్ పుచ్చ లక్ష్మీనారాయణ, యుటియఫ్ నేత బద్దం వెంకట రెడ్డి ,ప్రిన్సిపాల్స్ సంఘ నేత అజయ్,సామాజిక కార్యకర్తలు మండల పరశురాములు ,అనుమాండ్ల విద్యాసాగర్,టి జి ఓ అనుబంధ పలు ఉద్యోగ సంఘ నేతలు కూమరస్వామి, రఘుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సోగాల అంజయ్య, సుధాకర్ ల తో పాటు సుమారు 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఎమ్మెల్యే దొంతి ఆశీర్వాదం



నెక్కొండ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామానికి చెందిన వడ్డే జయ-వెంకటేశ్వర్లు కూతురు మౌనిక, చంద్రుగొండ మాజీ సర్పంచ్ ఎర్ర నాగమణి సాంబయ్య కుమారుడు సాయికిరణ్ ల వివాహ వేడుకకి ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక సుమంగళీ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలో నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ఏజిపి బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, చల్ల పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ , ఆవుల శ్రీనివాస్, రామారపు రాము, ఊడుగుల అశోక్ ,వ్యాసం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలి బిఆర్ఎస్ డిమాండ్

నెక్కొండ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ మండలం తూపనపల్లి గ్రామంలో ఆదివారం పల్లె దవాఖాన ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభోత్సవంలో అధికారులు ప్రోటోకాల్ ను ఉల్లంఘించి నిర్లక్ష్యంగా వ్యవహరించాలని తోపనపల్లి గ్రామ టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా మార్చి వేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇది ప్రభుత్వ అధికారిక కార్యక్రమమా లేక కాంగ్రెస్ పార్టీ కార్యక్రమమా అని ప్రశ్నించారు. గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో గౌరవ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పల్లె దవాఖానను మంజూరు చేయించి భూమి పూజ చేశారని గుర్తు చేశారు., పని పూర్తి అయిన తరువాత ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారిక కార్యక్రమాన్ని తమ పార్టీ సొంత కార్యక్రమంగా మారుస్తూ ప్రారంభించడం, ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యుని ఫోటోతో పాటు కాంగ్రెస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షుల ఫోటో వేయడం తగదన్నారు.ఈ సంఘటన పై జిల్లా కలెక్టర్ , జిల్లా వైద్యాధికారి స్పందించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో స్వచ్ఛభారత్



గణపురం రూరల్ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: గణపురం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చెల్పూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. బిజెపి రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులు ఏడు నూతల నిశిదర్ రెడ్డి ఆదేశాలతో మండల అధ్యక్షులు నవీన్ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య సీనియర్ నాయకులు దుగ్గిశెట్టి పున్నం చందర్, సిరికొండ రామారావు మామిడి రాజు గ్రామ యువకులు మహేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్హర్ లో ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి

### శ్రీపాద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

మల్హర్, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూరు లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 26వ వర్ధంతిని మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం కొయ్యూరు ప్రధాన చౌరస్తాలో ఘనంగా నిర్వహించి స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా అందరి మన్ననలు పొందడమే కాకుండా మారుమూల మంథని నియోజక వర్గంతో పాటు రాష్ట్రం నలుమూలల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి శ్రీపాద రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపిపి మలహాల్ రావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి, జిల్లా మత్స్యకశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, యూత్ సబ్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాకావత్



సవెందర్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మంత్రి రాజ సమ్మయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, మాజీ ఎంపీటిసి తిర్రి సమ్మయ్య, కేసారపు చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు కుంట సదానందం, ఆకుల శ్రీనివాస్, జక్కుల వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన రమేష్ నాయక్



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్) ఏప్రిల్13,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం లో తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య ఆదేశాలు మేరకు బీఆర్ఎస్ పార్టీ చిల్పూర్ మండల పార్టీ ఇంచార్జి మాలోతు రమేష్ నాయక్ అలాగే క్లస్టర్ ఇంచార్జి జనగాం యాదగిరి, మార్కెట్ మాజీ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు, వెంకటేష్, మోటం రాజులు రాజవరం, చిన్నపెండ్యాల, నష్కల్, వంగాల పల్లి గ్రామాల అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జిలు యూత్ నాయకులు,ముఖ్య నాయకులు, మహిళలు గ్రామాలలో క్లస్టర్ వారిగా సమావేశాలు ఆదివారం నిర్వహించారు. అదేవిధంగా పార్టీ మెటీరియల్ ఇవ్వడంతోపాటు 27 న జరగబోయే రజతోత్సవ సభకు సంబందించినా వెహికిల్స్,వివరాలు పబ్లిక్ నూ ఎలా తీసుకువెళ్ళాలి అనే విషయాలపై మాట్లాడం జరిగిందని రమేష్ నాయక్ తెలిపారు. అనంతరం రమేష్ నాయక్ రజతోత్సవ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయడానికి బీఆర్ ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్13,మేజర్ న్యూస్(సూర్య):నేడు జరగబోయే అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివుని పల్లి గ్రామంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశంనిర్వహించారు.జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తరువాత అంబేద్కర్ ఫోటోతో పాటు జాతీయ జెండాను,కాంగ్రెస్ పార్టీ జెండాను చేతపట్టుకుని జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదంతో గ్రామంలో గంటసేపు పాద యాత్ర నిర్వహించాలనిఅదేవిధంగా రాజ్యాంగ పరిరక్షణ గురించి గడప గడపకు వివరించాలని నిర్ణయించడం జరిగిందని గ్రామ శాఖ అధ్యక్షుడు నీలరాములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాములు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు. యూత్ కాంగ్రెస్ నాయకులు. అభ్యుదయ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర్ పోశాల కృష్ణ, మాజీ వార్డు సభ్యులు, సీనియర్ కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మేదరుల అభ్యున్నతికి కృషి చేస్తా

## వివాహ పరిచయ వేదిక ఏర్పాటు అభినందనీయం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హసన్పర్తి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ (సూర్య): మేదరుల అభివృద్ధికి, అభ్యున్నతికి పాటుపడతానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని శారద ఫంక్షన్ హాల్ లో మేదరుల మహా వివాహ పరిచయ వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కులవృత్తుల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మేదరుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మేదరుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 250 గజాలను కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కూడా తన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. త్వరలో మేదరి కులస్తుల సంఘం నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ సమస్యలు విన్నవించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు, పేద కులస్తుల అభివృద్ధికి, పేద విద్యార్థుల ఆర్థిక చేయూత, చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సమాజ సేవలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సొసైటీ సభ్యులకు సూచించారు. మేదరుల అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ మీ వెంట ఉంటారని అన్నారు. అనంతరం ఇంటలిజెన్స్ ఎస్పి దండుగూడెం రమేష్ మాట్లాడుతూ.. ఈ వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాలుగు రాష్ట్రాల నుంచి మేదరి కులస్తులు రావడం అభినందనీయమన్నారు అనంతరం డిసిపి నల్లమల రవి మాట్లాడుతూ.. మహేంద్ర ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఉద్యోగస్తులు తమ విధి నిర్వహణతో పాటు కుల సంక్షేమం కోసం పాటుపడడం సంతోషకరమన్నారు. వెల్ఫేర్ సొసైటీ కులస్తుల సంక్షేమం కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మేదరి ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ప్రతాపగిరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ప్రధాన కార్యదర్శి దీకొండ సరిత, కోశాధికారి దండుగూడెం ఉపేందర్, ప్రచార కార్యదర్శి చందా రాజేందర్, జాయింట్ సెక్రెటరీ చందా స్వరాజ్యం, ఉపాధ్యక్షులు ప్రతాపగిరి పద్మ, దీకొండ ఆశ, న్యాయ సలహాదారుడు దీకొండ సజ్జుమోహన్, సభ్యులు మహేష్, గణేష్, తెలంగాణ రాష్ట్ర మేదర సంఘం రాష్ట్ర కోశాధికారి పాత కోటి ఉమా, వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు పుట్టా యాదగిరి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి గోవర్ధన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మధిర రవీందర్, జనగామ జిల్లా అధ్యక్షులు నీలం సుధాకర్, భూపాల్ పల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి, సిద్దిపేట ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు వాసం నాగేశ్వరరావు, రాష్ట్ర జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.










## కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికునికి తీవ్ర గాయాలు



జఫర్ గఢ్, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గఢ్ విద్యుత్ సబ్ స్టేషన్ లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న తాటికాయల భాస్కర్ ఆదివారం మండల కేంద్రంలోని నల్లబండ వద్ద విద్యుత్ లైన్ మరమ్మతు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై విద్యుత్ స్తంభం మీది నుండి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి అక్కడే ఉన్న మిగతా విద్యుత్ సిబ్బంది వెంటనే జఫర్గఢ్ లో ప్రథమ చికిత్స చేయించి హనుమకొండలోని గార్డియన్ హాస్పిటల్ కి తరలించారు. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది.



## రోడ్లపై గుంతలు పూడ్చివేత



ఏటూరు నాగారం. ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని అటవి శాఖ కార్యాలయం మూల మలుపుల వద్ద ఆదివారం రోడ్లపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను ఏటూర్ నాగారం స్థానిక ఎస్సై తాజుద్దీన్. రేంజ్ అధికారి అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో వర్షానికి కంకర కొట్టుకు పోయిన గుంతలను పూడ్చి మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగింది. దీంతో వాహనాదారులకు రోడ్లపై గుంతల ప్రయాణం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అధికారుల సేవలను ప్రజలు అభినందిస్తూ కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో అటవి శాఖ. పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆదివారం పేటలో వృద్ధురాలి దారుణ హత్య



కాటారం, ఏప్రిల్ 13, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం ఆదివారం పేటలో వృద్ధ రాలు దారుణ హత్యకు గురైంది. ఆదివారం ఉదయం సమయంలో జరిగిన సంఘటన వెలుగుల వచ్చిన తర్వాత స్థానికులకు తెలియడంతో ఒక్కసారి భయభ్రాంతులకు గురయ్యారు. ఒంటరిగా ఉంటున్న ఓడేటి మల్లు బాయి (72) దుకాణం నిర్వహిస్తుంది. మల్లు బాయిని దుండగులు గొడ్డలితో హత మార్చారు. పోలీసులు బంధువుల తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం పేట నివాసం ఉంటున్న ఓడేటి మల్లు బాయ్ (72) భర్త, కుమారుడు కొన్ని సంవత్సరాల క్రితం మరణించారు. మల్లు బాయ్ ఇంట్లో ఒంటరిగా జీవిస్తున్నారు. శనివారం రాత్రి పొరుగు వారితో మాట్లాడిన తర్వాత అమ్మ నిద్ర పోయింది. ఆదివారం తెల్లవారుజామున పాలు పోసే వ్యక్తి పోయేసరికి మల్లు బాయ్ రక్తపు మడుగులో మరణించి ఉంది. స్థానికులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించ డంతో మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయడం తో కాటారం డిఎస్పి జి రామ్మోహన్ రెడ్డి సంఘటన స్థలాన్ని క్షుణంగా పరిశీలించారు. క్లూస్ టీమ్స్, జాగిలాలతో పరిశీలించారు. కూతురు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు.




## ఉద్యోగుల కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలి

### టీఎస్ యూటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్13,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యా యుల ఉద్యమ దిక్సూచి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో సంఘ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పతాక అవిష్కరణ కార్యక్రమం జరిగింది.సంఘ పతాకాన్ని రంజిత్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశానికి మండల శాఖ అధ్యక్షుడు కోరుకొప్పుల రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 51సంవత్సరాలు దాటిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన తరువాత టీఎస్ యూటీఎఫ్ ఏర్పడి 11 వసంతాలు పూర్తయ్యాయన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో అయినా తెలంగాణ రాష్ట్రంలో అయినా ప్రభుత్వ విద్యారంగ సంక్షేమం కోసం ఉపాధ్యాయుల హక్కుల రక్షణ కోసం సంఘం కట్టుబడి అనేక ఉద్యమాలు చేసిందని పేర్కొన్నారు. జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడ్డ 5విడతల కరువుభత్యాన్ని వెంటనే చెల్లించాలని వేతన సవరణ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరం లో విద్యార్థుల నమోదు కోసం సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శివునిపల్లి హైస్కూలు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కుసుమ రమేష్, మాజీ జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, జిల్లా కార్యదర్శి బానోత్ వసంత నాయక్, జఫర్గఢ్ ప్రధాన కార్యదర్శి భాను ప్రకాశ్,తరిగొప్పుల అధ్యక్షుడు ఆవుల అమర్ నాథ్,చిల్పూర్ నాయకుడు దేవ్ సింగ్,పాలకుర్తి నాయకుడు తాళ్లపల్లి నీలకంఠం,అడికే సతీశ్ కుమార్, పిట్టల మహేందర్, వంగ నాగరాజు,హైదర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ యూనుస్



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్13, మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర ప్రభు త్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పాటు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలాగా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహ్మద్ యూనిస్ కోరారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోడానికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం నిరుద్యోగులు తీవ్రంగా రోజుల తరబడి ఇబ్బందులు పడుతూ తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఇప్పటికే లక్షలాది మంది దరఖాస్తు చేసుకోగా ఇంకా దరఖాస్తు చేసుకోడానికి లక్షల్లో ఉన్నారని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే ఉద్యోగ ఉపాధి అవకాశం లేని నిరుద్యోగులు ఎంత మంది ఉన్నారో అర్థమవుతుందన్నారు. నిరుద్యోగులకు దాదాపు పది రోజులైనా గానీ ధ్రువీకరణ పత్రం రావడం లేదని ఇదేమిటని తాహసిల్దార్ కార్యాలయంలో అడిగితే సాఫ్ట్వేర్ ఇబ్బంది ఉందని సమయం పడుతుందని చెప్పడంతో దరఖాస్తు చేసుకోవాలన్నా నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందన్నారు. కొన్ని బ్యాంకులకే ఈ పథకం అనుసంధానం ఉన్న నేపథ్యంలో కొత్తగా బ్యాంకులు అకౌంట్లు తీసుకోవడానికి సమయం పడుతుందని దరఖాస్తు స్వీకరణకు ఈనెల 14 వరకు చివరి తేదీ ఉండడంతో నిరుద్యోగులు తాహసిల్దార్ కార్యాలయాల వద్ద బ్యాంకుల వద్ద ధ్రువీకరణ పత్రాల కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తరచు సర్వర్ డౌన్ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే వరుసగా మూడు రోజులు పాటు బ్యాంకు సెలవల దృష్ట్యా ప్రభుత్వం ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని ఇంకో వారం రోజులపాటు దరఖాస్తు తేదీనే పొడిగించాలని కోరారు.

# మాజీ కూడా చైర్మన్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు





హనుమకొండ, ఏప్రిల్ 13 ,మేజర్ న్యూస సూర్య: బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తల్లి మర్రి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి స్వగ్రామం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలము వెలిశాల గ్రామానికి బిఆర్ఎస్ నేతలు వెళ్లి వారీ తల్లి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు,మాజీ శాసనస భ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,అరూరి రమేష్,మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, డా.కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి ,కౌడగాని రాంబాబు, డా. మోటె చిరంజీవి, గాయకుడు ఏపూరి సోమన్న,జిల్లా నాయకులు రెంటల కేశవరెడ్డి,నార్లగిరి రమేష్, ఖలీల్, నయీమ్ లు పరామర్శించారు. వారి వెంట బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బత్తిని వెంకట్ ఏకగ్రీవంగా ఎన్నిక



గోవిందరావుపేట, ఏప్రిల్ 13 (మేజర్ న్యూస్ సూర్య): మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బత్తిని వెంకట్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిధిలోని చల్వాయి గ్రామంలో ఆదివారం జరిగిన గోవిందరావుపేట మండల విలేకరుల సమావేశంలో లక్నవరం ప్రెస్ క్లబ్ గౌరవధ్యక్షులుగా బొల్లోజు సదానంద యోగి, అధ్యక్షులుగా బత్తిని వెంకట్, ఉపాధ్యక్షుడిగా పగడాల వాసు రెడ్డి, కార్యదర్శిగా సామ బుచ్చిరెడ్డి, కోశాధికారిగా తుక్కాని ఎల్లారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బత్తిని వెంకట్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తోడ్పడుతానని, ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇండ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్నవరం ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు మోడం సారంగపాణి, సభ్యులు ఆకుల యుగేందర్, నెక్కొంటి సునీల్, అంకం వినయ్ కుమార్, నర్రా రఘువీరు, వేముల సతీష్, గుండెబోయిన అనిల్, బానోతు వెంకన్న, కళ్లెం రవి తదితరులు పాల్గొన్నారు

# పేదవారికి సేవ చేయడమే దుద్దిళ్ళ కుటుంబ లక్ష్యం



## శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తాం

## కాటారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాటారం, ఏప్రిల్ 13, మేజర్ సూర్య న్యూస్: పేదవారికి సేవ చేయడమే మా కుటుంబ లక్ష్యం అని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలో శ్రీపాదరావు వర్ధంతి పురస్కరిం చుకొని చింతకాని క్రాస్ వద్ద గల శ్రీపాద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిఎల్ఎం గార్డెన్లో ఏర్పాటు మాజీ సభాపతి శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని బిఎల్ఎం గార్డెన్స్ లో మంత్రి కంటి అద్దాలను పేషెంట్లకు అందచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కాటారం, మహాదేవపూర్, మహ ముత్తారం, మలహార్ రావు, పలిమెల మండల కు సంబంధించి 243 మంది లబ్ధిదారులకు కోటి 90 లక్షల విలువ వేసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ శ్రీపాదరావు మరణం అనంతరం వారి అడుగుజాడల్లో నడవాలని ఉద్దేశంతో వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తున్నామని వారి ఆశయ సాధన కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు. కష్ట సమయంలో మా వెన్నంటి ఉండి మాకు చేయూతనిచ్చిన నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.చిల్లర రాజకీయాలకు మా కుటుంబం ఎప్పుడు దూరంగా ఉంటుందని ప్రజాసేవలో మేము ఎల్లప్పుడూ ముందుకెళ్తామని ప్రజల సేవ చేయడానికి మా కుటుంబం ఉందని అన్నారు. అనంతరం కాటారం గ్రామ పంచాయతి కార్యాలయం 50 లక్షలతో రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనం, కాటారం మండలానికి సంబంధించిన కోటి రూపాయలతో నిర్మించనున్న స్పోరట్స్ స్టేడియం కాంప్లెక్స్ నిర్మాణం (వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోచ్, బ్యాడ్మింటన్ కోర్టు,ఓపెన్ జిమ్, క్రికెట్ నెట్) శంకుస్థాపన, 14 లక్షలతో కాటారంలో చిల్డ్రన్స్ పార్క్, 2 కోట్లతో పిడబ్ల్యు రోడ్డు దామరకుంట నుండి మానేరు వరకు బీటీ రోడ్ వరకు, 3 కోట్లతో ఒడిపిలవంచ నుండి గూడూరు జెడ్పీ రోడ్డు వరకు బీటీ రోడ్డు, 3 కోట్ల,95 లక్షలతో పిడబ్ల్యు రోడ్డు నుండి ధన్వాడ – బూడిద పల్లి వరకు బీటీ రోడ్డు, 2 కోట్లతో గుండ్రాతిపల్లి నుండి ఊట్లపల్లి పోచమ్మ దేవాలయం వరకు బీటీ రోడ్డు కోటి 90 లక్షల రూపాయలతో కాటారం మండలంలోని గ్రామాలలో అంతర్గత సిసి రోడ్డు, సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు, 2005 మహిళా సంఘాలకు 3,12,64,235 రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శంకుస్థాపనలు, పంపిణీ చేశారు. అంతకుముందు కాటారం, మహాముత్తారం, మలహార్ రావు, మహాదేవ్ పూర్ మండలాలకు వైకుంఠ రధాలకు అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి ప్రారంభోత్సవం చేసి నాలుగు మండలాలకు అందచేశారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ సిఎస్ ఆర్ నిదులు 20 లక్షలతో అందించిన అంబులెన్స్ పలిమెల మండలానికి మంత్రి మీదుగా ప్రారంభోత్సవం చేసి అందచేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజలు చాలా సార్లు తన దృష్టికి తెచ్చారని అవన్నీ నేడు నెరవేర్చే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నామని దరఖాస్తు చేసుకోవాలని పథకం వివరాలను వివరించారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదని, మిగిలిన వాటా బ్యాంకు లేదా లబ్ధిదారులు చెల్లించాలని సూచించారు. పథకాన్ని నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని సూచించారు. మీరు మరో 10 మందికి ఉపాధి కల్పించాలని తెలిపారు. మే 15 నుండి 26వ తేది వరకు జరుగనున్న సరస్వతి పుష్కర పనులను 35 కోట్ల తో చేపట్టినట్లు తెలిపారు. టెంట్ సిటి ఏర్పాటు ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హూర్ నాయక్, ఎంపీడీవో బాబు, తహసిల్దార్ నాగరాజు, ఎంపిఓ వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, , మాజీ ఎంపీపీ పంతకాని సమయ్య, మాజీ ఎంపీపీ రాణి బాయి,ఆర్డబ్ల్యూ ఏ ఈ రాజశేఖర్, పంచాయతి రాజ్ ఏ ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.








# దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రాథమిక నివేదిక అందించాలి

## వడగండ్ల వాన బీభత్సంపై స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## రెవెన్యూ, అగ్రికల్చర్, అధికారులకు ఎమ్మెల్యే కీలక ఆదేశాలు

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్13,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని లింగాల ఘనపూర్, రఘునాథ్ పల్లి మండలాల్లో గాలివాన, వడగండ్ల వాన పంటలను అతలాకుతలం చేసింది. విషయం తెలిసిన వెంటనే తక్షణమే స్పందించిన మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులను అప్రమత్తం చేశారు. అకాల వర్షాలు, వడగళ్లకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రాథమిక నివేదిక అందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మార్కెట్లోకి వచ్చిన పంట ఉత్పత్తులను జాగ్రత్తగా కాపాడాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.కొనుగోలు చేసిన ఉత్పత్తులను వెంటనే గోదాములకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో నేడు, రేపు, ఎల్లుండి కూడా పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గ రైతులు ఎవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాలను రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్లా



దామెర:ఏప్రిల్ 13మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని పసరగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కౌటం మోహన్ కుమారుడు ఆయన్ష్ అనారోగ్యంతో కొద్దిరోజుల క్రితం మృతిచెందగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆయాన్ష్ కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన గజ్జి చిరంజీవి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగితెలుసుకున్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గండు రాము బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పాలకుర్తి ఏప్రిల్ 13మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలోని జిల్లా ఉన్నత ప్రజా పరిషత్ పాఠశాలలో 2006-07 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు నేర్పిన గురువులను సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఆరు బెంచీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, భాగ్యలక్ష్మి, బాలమల్లు, దయాకర్, రమేష్, కుమార్, యాదగిరి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ లచ్చయ్యను పరామర్శించిన నాయకులు



మరిపెడ,ఏప్రిల్ 13,మేజర్ న్యూస్(సూర్య):ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చన్నను మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష,మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్,నాయకులు మెంచు అశోక్ కుమార్ లు ఆధివారం పరామర్శించారు. మరిపెడ మండల కేంద్రంలోని ఎస్బిఐ వద్ద ఈనెల 9వ తేదీన జరిగిన ప్రమాదంలో జర్నలిస్టు లచ్చన్నకు ఎడమ భుజం విరిగింది. విషయం తెలుసుకున్న నాయకులు అబ్బాయి పాలెం లోని వారి స్వగృహంలో పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన మేరకు విశ్రాంతి తీసుకావాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. వారి వెంట గుండగాని బాబు,ఉత్తేజ్ వర్మ ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలం





### రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్సీ మధుసూదనాచారి

### భారీ బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

ఎల్కతుర్తి (భీమదేవరపల్లి) ఏప్రిల్ 13(మేజర్ న్యూస్ సూర్య):గత 14 నెలల పాలనలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని ఎమ్మెల్సీ మధుసూదనాచారి ధ్వజమెత్తారు. ఎల్కతుర్తి లో ఈనెల 27 న నిర్వహించబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లను ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హింసకు తావు లేకుండా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. 25 సంవత్సరాల కాలంలో ఈ దేశంలో ఏ రాజకీయ పార్టీ ప్రజలను ఉద్యమం వైపు నడిపించిన దాఖలాలు లేవని, కేవలం బి.ఆర్.ఎస్ పార్టీకి మాత్రమే ఆ ఘనత దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దుర్మార్గమైన రాక్షస పాలన కొనసాగుతుందని, హైడ్రా, హెచ్ యు సి సంఘటనలే అందుకు ఉదాహరణలని ఆరోపించారు. గత 10 ఏళ్లలో కెసిఆర్ నిర్మాణాత్మక పాలన అందించారని గుర్తు చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఇది చారిత్రాత్మక సభ గా నిలిచిపోతుందన్నారు. ప్రతి ఇంట్లో ఎల్కతుర్తి భారీ బహిరంగ సభ గూర్చే మాట్లాడుకుంటున్నారని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా రజతోత్సవ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నేడు అంబేద్కర్ జయంతి వేడుకలు

### హాజరుకానున్న మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, ఏప్రిల్ 13(మేజర్ న్యూస్ సూర్య):డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నేడు భీమదేవరపల్లి మండలంలో మహనీయుల జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేడుకల కోసం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా ఏర్పాట్లను పూర్తి చేశారు. కాగా ఈ వేడుకలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో దళిత గిరిజనులు, వివిధ సామాజిక వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహనీయుల జయంతోత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు కోరారు.



# ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ పతిష్ట



### - వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ,ఏప్రిల్ 13,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం రాంపురం గ్రామ పాలేరు వాగు ఒడ్డున నూతనంగా నిర్మించిన ఆలయంలో యాదవుల ఆరాధ్య దేవత శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహ పతిష్ట శుక్ర,శని,ఆదివారంతో వేదపండితులు బ్రహ్మశ్రీ అప్పె రవి శంకర్ శర్మ మంత్రోచ్చారణల మధ్య జరిగింది. పూర్ణాహుతి, కుంభాభిషేకం,పంచ దర్శనం,అర్చన,అష్టోత్తర పూజ,నీరాజనం, మంత్రపుష్పం,గ్రామస్య వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ అనంతరం వేద స్వస్తి,నాడిసందానం, ఆవాహిత అంగహోమం, కళాహోమం,కళాకర్షణ న్యాసం,ప్రాణ ప్రతిష్ట, అష్టోత్తరక ద్రవ్య విశేష హోమం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున మహాఅన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గంగమ్మ ఆలయ నిర్మాణంకోసం గ్రామస్తులు, దాతలు తమవంతు సాయం అందించినందుకు ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము నరేష్,గాదె అశోక్ రెడ్డి, రామడుగు అచ్చుర్రావు, గుగులోతు వెంకన్న, గుగులోతు రాంబాబు, తేజావత్ రవీందర్,ముఖేష్, రాంపెల్లి రవి, పరశు రాములు,పెద్ద గొల్ల అవిలయ్య,సారగొల్ల కోడి శ్రీను,కొమ్ము చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యాదవ కుల పెద్దలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



గూడూరు ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దుబ్బ గూడెం తండా లో ధారావత్ సక్రూ - అచ్చలి ప్రథమ కుమారుడు చి"సంతోష్ - ప్రమీల ల రిసెప్షన్ వేడుకకు మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో దుబ్బ తండ మాజీ సర్పంచ్ బాలాజ గూడూరు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా..



పరకాల రూరల్ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య:పరకాల మండలం నాగారం గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ఉమ్మడి వరంగల్ జిల్లా గొర్లకాపర్ల సహకార సంఘం మాజీ వైస్ ప్రెసిడెంట్ కంచ రవీందర్ - రాజమణి దంపతుల కుమారుడు రంజిత్ కుమార్ - మౌనిక ల వివాహ మహోత్సవ వేడుకలు పరకాల పట్టణ కేంద్రంలోని ఎంఎన్ రావు ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చింతి రెడ్డి సాంబ రెడ్డి. ఏరుకొండ శ్రీనివాస్. మరియు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



గూడూరు ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య ) మండలంలోని కోబల్ తండా గ్రామపంచాయతి, లైన్ తండా కు చెందిన బానోత్ హుస్సేన్ ఇటీవల మృతి చెందగా విషయం తెలిసి అబ్బో బాగా శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మృతుని నివాసానికి వెళ్లి మృతుడు బానత్ హుస్సేన్ చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు బిఅనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ ఎల్లవేళలా అండగా ఉంటానని మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారితో పాటు మండల ఈ కార్యక్రమంలో యువజన నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..





**వరి కోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ..**

**రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి.**

నడి కూడ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ సూర్య:కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం నడికుడ మండలం వరికోల్ గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మరియు కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.

అనంతరం రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అవమానించిందని, రాజ్యాంగ పరిరక్షనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారంనిర్వహిస్తున్నామన్నారు.

మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలనీ పోరాటం చేయాల్సిన పరిస్థితి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు.ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరించాలన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.కుల మతాలను రెచ్చగొడుతూ బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుందని అన్నారు.దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరియు భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సమన్వయ కమిటీ సభ్యులు మండల సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఎన్న వేడుకల కోసం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా ఏర్పాట్లను పూర్తి చేశారు. కాగా ఈ వేడుకలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో దళిత గిరిజనులు, వివిధ సామాజిక వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహనీయుల జయంతోత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు కోరారు.

# అభాగ్యులను ఆదుకోవడంలోనే ఆత్మసంతృప్తి



**-సామాజిక సేవకులు గొర్రె చిట్టిబాబు.**

**-అమ్మఒడి ఆశ్రమంలో పేదచిన్నారులకు దుస్తుల పంపిణి.**

**-వృద్ధులకు నిత్యావసర వస్తువుల అందజేత**

దంతాలపల్లి ఏప్రిల్ 13(సూర్య న్యూస్): తల్లిదండ్రులు లేకనో చేయూతనిచ్చేవారు దొరకకనో విధివంచితులైన అభాగ్యులకు సాయమందించడంలోనే ఆత్మసంతృప్తి ఉంటుందని సామాజిక సేవకులు, సీనియర్ జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు అన్నారు ఏప్రిల్ 14న అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న తన కుమారుడు అంబేద్కర్ అభినందన్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆదివారం దంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారం అమ్మ ఒడి ఆశ్రమంలో పేద చిన్నారులకు దుస్తులు, వృద్ధులకు నిత్యావసర వస్తువులు అందజేశారు. మానవ సేవే మాదవ సేవయని, దిక్కు మొక్కులేని దీనులకు తమకు తోచిన సాయమందించినపుడే మన జీవితానికి సార్థకత ఉంటుందన్నారు. అనాథ వృద్ధుల ఆలనా, పాలన, పేద చిన్నారులకు ఉచిత విద్య అందజేస్తున్న ఆశ్రమ నిర్వాహకుల సేవలు అభినందనీయం అన్నారు. ఆశ్రమంలోని అభాగ్యులను ఆదుకునేందుకు మానవతా వాదులు ముందుకు వచ్చి అమ్మ ఒడి అనాధాశ్రమ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులు తమకు ఎవరూ లేరు మేము అనాథలమనే భావన రానీయకుండా ఆత్మవిశ్వాసంతో జీవనం కొనసాగించాలని కోరారు. మున్ముందు కూడా తనకున్నంతలో తోచిన సహాయం ఆశ్రమానికి అందిస్తానని ఆశ్రమ నిర్వాహకులకు తెలిపారు. వృద్ధులు, ఆశ్రమ నిర్వాహకులు అమెరికాలో చదువుకుంటున్న అంబేద్కర్ కు ఫోన్ లో పుట్టిన రోజు శుభాశీస్సులు, అభినందనలు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుల్లో ఒకరైన కాటి రాములు, సినీ సంగీత దర్శకులు చుక్కా శ్రీనివాస్,పంతం విజయేందర్,గంగుల శ్రీనివాస్, బానోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించాలి.



కాజీపేట ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య)చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ను అమలు చేయాలని కాజీపేట మీడియా పాయింట్ లో దళిత, గిరిజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ను విడుదల చేయటం జరిగింది. దళిత, గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వనికి లేదని దళిత, గిరిజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొల్లి కొండ వీరేందర్, ప్రధాన కార్యదర్శి భూక్య సాంబయ్య నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో ఉన్న ప్రతి దళిత గిరిజన కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇచ్చే అంబేద్కర్ అభయ హస్తం పథకమును అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రారంభించాలని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా దళిత, గిరిజనులకు ప్రత్యేకంగా ఒక్క పథకమును కూడా ప్రారంభించకపోవడం శోచనీయం. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ మీద ఒక్కసారి కూడా ఈ ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం బాధాకరం. దళిత గిరిజనులకు ఇచ్చిన హామీలను నమ్మి దళిత, గిరిజనుల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా దళిత, గిరిజనులను మోసం చేస్తుంది. అందుకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులే నిదర్శనం కెసిఆర్ ప్రభుత్వము దళిత సంక్షేమం కోసం 2023-24 లో రూ.21,072 కోట్లు కేటాయిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వము 2024-25 లో కేవలం రూ.7,638 కోట్లు కేటాయించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమం కోసం గత ప్రభుత్వం రూ.4,365 కోట్లు కేటాయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.3,969 కోట్లు మాత్రమే కేటాయించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వము దళిత, గిరిజన సంక్షేమం కోసం ఏకంగా రూ.13,830 కోట్లు కోత విధించారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ ద్వారా విదేశాల్లో చదువుతున్న దళిత గిరిజనుల విద్యార్థుల బకాయిలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో ఆ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా తక్షణమే అంబేద్కర్ అభయస్థ పథకం ను ప్రారంభించాలి. అదేవిధంగా అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ రెండోదప నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బెదరకోట రంజిత్, బరిగెల వినయ్, గబ్బెట శ్రీనివాస్, మంద శ్రీనివాస్, పడిదాల శేఖర్, బొల్లె కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఐటి వరంగల్‌లో మానసిక ఆరోగ్య సంక్షోభం , విద్యాపరమైన ఒత్తిడి పై ఆందోళన చేపట్టిన విద్యార్థులు





కాజీపేట ఏప్రిల్ 12, కాజీపేట లోని ఎన్ఐటి విద్యార్థులు ప్రధాన ద్వారం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ వరంగల్ విద్యార్థిని, విద్యార్థులు బరువెక్కిన హృదయంతో మరియు సంస్థలో అధ్వాన్నంగా మారుతున్న విద్యా వాతావరణం గురించి తీవ్ర ఆందోళనతో ఇప్పటికే విలువైన ప్రాణాలను కోల్పోయిన మరియు అనేక మంది విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తూనే ఉన్న అత్యంత తీవ్రమైన విషయంపై మీ దృష్టిని వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను. ఇటీవల, తోటి విద్యార్థి విషాదకరంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇంకా, విచారణలో ఉండగానే, తీవ్రమైన చదువు ఒత్తిడితో పాతుకుపోయినట్లు అనిపిస్తుంది. ఈ సంఘటన వేరు కాదు - ఇది మా క్యాంపస్‌లో పెరుగుతున్న సంక్షోభాన్ని ప్రతిబింబిస్తుంది. ఇక్కడ పెంపొందించబడుతున్న విషపూరిత విద్యా వాతావరణాన్ని హైలైట్ చేసే కొన్ని ఉదాహరణలను మీ దృష్టికి తీసుకు వస్తున్నాము. దృఢమైన హాజరు విధానాలు: 80 శాతం హాజరు అవసరం కంటే తక్కువగా ఉన్న విద్యార్థులు - నిజమైన వైద్య పరిస్థితుల కారణంగా కూడా - తీవ్రమైన అనారోగ్యాలతో ఆసుపత్రిలో చేరితే తప్ప పరిగణించబడదు. మూడు సబ్జెక్టులలో 77 శాతం, 75 శాతం మరియు 73 శాతం హాజరు ఉన్న ఒక విద్యార్థి సరైన వైద్య కారణాలను కలిగి ఉన్నప్పటికీ వచ్చే ఏడాది కోర్సులను పునరావృతం చేయవలసి వచ్చింది. ఇది కరుణ కాదు - ఇది క్రమశిక్షణ పేరుతో క్రూరత్వం. 2.ఇన్సెన్సిటివ్ అడ్మినిస్ట్రేషన్: తక్కువ సి జి పి ఏ ఉన్నందుకు ఒక విద్యార్థిని డీన్ ప్రశ్నించారు. తనకు కేటాయించిన బ్రాంచ్‌పై ఆసక్తి లేదని వివరించడంతో, "కాలేజీని విడిచిపెట్టమని" సూటిగా చెప్పారు. మద్దతు లేదా మార్గదర్శకత్వం అందించే బదులు, ఇటువంటి ప్రతిస్పందనలు విద్యార్థుల నిరుత్సాహానికి మాత్రమే తోడ్పడతాయి. 3.ప్రతిదీ సి జి పి ఏ చుట్టూ తిరుగుతుంది: ప్లేస్‌మెంట్‌ల నుండి ఇంటర్న్‌షిప్‌ల వరకు, కళాశాల ఈవెంట్‌లలో పాల్గొనడం వరకు ౧ 6.5 సి జి పి ఏ కంటే తక్కువ ఉన్న విద్యార్థులు సమర్థవంతంగా మినహాయించబడ్డారు. సి జి పి ఏ తక్కువగా ఉన్నందున పవర్‌లిఫ్టింగ్‌లో అద్భుతమైన విజయాలు సాధించిన విద్యార్థి ఇంటర్-ఎన్ఐటి ఈవెంట్‌లలో పాల్గొనకుండా నిరోధించబడ్డాడు. విద్యార్థి విలువకు సి జి పి ఏ మాత్రమే కొలమానమా? 4. కో-కరిక్యులర్ ఎక్సలెన్స్‌ని నిరుత్సాహపరచడం: మా బాస్కెట్‌బాల్ జట్టు మిడ్-సెమ్ పరీక్షలను ఉటంకిస్తూ ఇంటర్-ఎన్ఐటి టోర్నమెంట్‌లో పాల్గొనడానికి నిరాకరించబడింది, అదే అకడమిక్ షెడ్యూల్‌తో ఇతర ఎన్ఐటి లు తమ జట్లను అనుమతించినప్పటికీ. ఈ రకమైన దృఢత్వం విద్యావేత్తలకు మించి విద్యార్థుల ఎదుగుదలను అడ్డుకుంటుంది. మేము దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షల్లో ఒకటైన జెడ్ ఇ ఇ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులం. మేము సోమరి లేదా అసమర్థులం కాదు. కానీ ప్రస్తుత వాతావరణం - గ్రేడ్‌లపై అబ్సెసివ్ దృష్టి, సానుభూతి లేకపోవడం మరియు ఏకపక్ష విధానాల వల్ల - చాలా మంది మానసిక ఆరోగ్యాన్ని అణిచివేస్తోంది. మాకు మార్పు కావాలి. మాకు మానవత్వం కావాలి. మానసిక ఆరోగ్యానికి, సంపూర్ణ వికాసానికి, అకడమిక్ పనితీరుతో పాటు కరుణకు కూడా విలువనిచ్చే వ్యవస్థ మాకు అవసరం. విద్యార్థుల ఆత్మహత్య కేసును విచారించేందుకు మరియు భవిష్యత్తులో ఇటువంటి విషాదాలు జరగకుండా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్‌లో విద్యా విధానాలలో సంస్కరణలను ప్రారంభించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని మేము అభ్యర్థిస్తున్నాను. విద్యార్థులను ముందుగా మనుషులని మరచిపోయే వ్యవస్థకు యువత ప్రాణాలు పోకుండా చూసుకోండి. చాలా మంది గొంతు లేని విద్యార్థుల తరపున మేము దీన్ని వ్రాస్తున్నాము అని విద్యార్థులు తెలిపారు. అనంతరం మూడు రోజుల క్రితం వడ్డేపల్లి చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్న ప్రతి సాయి ఆత్మకు శాంతి చేకూరాలని విద్యార్థులందరూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

# రైతుల సంక్షేమం కోసమే ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం జంగా రాఘవరెడ్డి



కాజీపేట ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ (సూర్య) రైతు ను రాజు ను చేయడం కోసమే ఇందిరమ్మ రాజ్యం పని చేస్తుందని, అందులో భాగంగా రైతు సంక్షేమము కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. ఆర్. నాగరాజు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. కాజీపేట మండలం టేకులగూడెం లో ఐకెపి సెంటర్ ప్రారంబోత్సవ కార్యక్రమం కు వర్ధన్న పేట ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు ముఖ్య అతిది గా, ఆత్మీయ అతిథి గా తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగానే సన్నాలు పండించే రైతులను ప్రోత్సహించేందుకు మద్దతు ధరతో పాటు అదనంగా 500బోనస్ అందిస్తోందని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని, రైతులు తమ పంటను అమ్మిన రెండు మూడు రోజులలో డబ్బులు అందే విధంగా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేయాలని నిర్వాహకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విపరీతమైన ఆర్థిక ఇబ్బందులలో ఉన్నా పేదలకు సంక్షేమ పథకాలు ఆపకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు, ఆశీర్వాదలు ఉండాలని కోరారు. అలాగే వ్యవసాయ అధికారులందరూ రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను తెలియజేయాలని అధికారులు రైతులతో మీటింగ్లు పెట్టుకొని వారికి సమాచారం అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారులను మందలించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ వనం రెడ్డి, డిసిఓ సంజీవ రెడ్డి, ఏవో సంతోష్, ఎమ్మార్వో బావుసింగ్ కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్, అర్జును గౌడ్, 64వ డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్ మహిళా మండల అధ్యక్షురాలు నీలం రజిని మండల, గ్రామ, స్థాయి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.